క్లుప్తంగా

అమ్మవారిని దర్శించుకున్న అనంతపురం జడ్జి



పెనుగంచిప్రోలు: గ్రామంలో వేంచేసి ఉన్న తిరుపతమ్మవారిని బుధవారం అనంతపురం జూనియర్ సివిల్ జడ్జి జూనెబోయిన సుజిన్‌కుమార్, మనీషా దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆశీర్వచనం అనంతరం ఆలయ అధికారులు వారిని అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలతో సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది జూనెబోయిన శ్రీనివాసరావు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నందిగామ: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆ శాఖ ఏఈ దిబ్బయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ శివారు అనాసాగరం సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ నేపథ్యంలో పట్టణ శివారు అనాసాగరం తో పాటు మండలంలోని మునగచర్ల, హనుమంతుపాలెం, అడవిరావులపాడు, లింగాలపాడు, లచ్చపాలెం, తక్కెళ్ళపాడు, పాత బెల్లంకొండవారిపాలెంలలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలన్నారు.

మాదక ద్రవ్యాలతో మానసిక రుగ్మత



భవానీపురం(విజయవాడపశ్చిమ): మాదక ద్రవ్యాల వినియోగం ఒక మానసిక రుగ్మత అని, వాటికి బానిసలై నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(ఎస్ఈబీ) భవానీపురం స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి.శ్రీనివాస్ తెలిపారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించి యువతను, విద్యార్థులను కాపాడటం మనందరి సామాజిక బాధ్యత అన్నారు. డిస్ట్రిక్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ స్పెషల్ ఆఫీసర్ కేఆర్‌కే ప్రసాద్ ఆదేశాల మేరకు ఎస్ఈబీ భవానీపురం స్టేషన్‌లో ఆయన ఇబ్రహీంపట్నం ఎంఎస్‌కేలతో బుధవారం సమావేశం నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాల గురించి ఎంఎస్‌కేలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం కారణంగా నేరాలు పెరుగుతున్నాయని, గంజాయి, ఇతర డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియచేయాలని లేదా టోల్ ఫ్రీ నంబర్ 14500కి ఫోన్ చేసి చెప్పాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని చెప్పారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. మత్తు పదార్థాలు ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తాయన్న విషయాన్ని విద్యార్థి దశ నుంచి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ముఖ్యంగా సచివాలయాల పరిధిలో డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్థాల గురించి సమావేశాలు నిర్వహించి యువతను చైతన్యపరచే బాధ్యత ఎంఎస్‌కేలపై ఉందన్నారు. అందుకు తమ సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు.

యోగాతో మానసిక ప్రశాంతత



మధురానగర్(విజయవాడసెంట్రల్): యోగాతో మానసిక ప్రశాంతత కలుగుతుందని గులామొహిద్దీన్‌నగర్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎస్‌కే ఆయేషా సూచించారు. స్థానిక అల్లూరి సీతారామరాజు వంతెన సమీపంలోని గులామొహిద్దీన్‌నగర్ డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్యకేంద్రంలో బుధవారం ఆరోగ్య అవగాహన వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యోగా వల్ల మానసిక ఒత్తిడి తొలగిపోతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగా చేయటం అలవాటు చేసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎండలు అధికంగా ఉన్న దృష్ట్యా గర్భిణులు అప్రమత్తంగా ఉండాలని ఎండల్లో తిరగకూడదని సూచించారు. అనంతరం గర్భిణులు, చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు వేశారు. కమ్యూనిటీ ఆర్గనైజర్ దాసరి ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యకేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఖరీదైన వ్యాక్సిన్లు, రక్త పరీక్షలను ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అనంతరం యోగా చేశారు. ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సాహసోపేత నిర్ణయాలతో సీఎం జగన్ పాలన

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

జమ్మవరం(వీరులపాడు): సాహసోపేత నిర్ణయాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. మండలంలోని జమ్మవరం గ్రామంలో బుధవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సముచిత స్థానం కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. గత ప్రభుత్వాలకు సాధ్యం కాని రీతిలో బడుగు, బలహీన వర్గాలకు ఉప ముఖ్యమంత్రి, మంత్రి పదవులు కట్టబెట్టారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసి ప్రజా మన్ననలు పొందుతున్నారని తెలిపారు. చంద్రబాబు తన హయాంలో ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని చెప్పారు. సంక్షేమ పథకాలు పొందేందుకు కూడా జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కానీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎవరి చుట్టూ తిరగాల్సిన పని లేకుండా వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలను నేరుగా ఇళ్ల ముంగిటకే అందిస్తున్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, పార్టీ గ్రామ కన్వీనర్ నన్నెబోయిన తిరుమలరావు, ఎంపీటీసీ సభ్యురాలు యాదాల సుజాత, వైస్ ఎంపీపీ వేమూరి ఆదాం, నాయకులు యాదాల దాసు, మేచర్ల రమేష్, నాగేశ్వరరావు, సురేష్, కుంపటి శ్రీను, పలువురు నాయకులు, వలంటీర్‌లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ సంకల్పంలో భాగస్వాములు కావాలి



తడిపొడి చెత్త సేకరణ డబ్బాలను అందజేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

జమ్మవరం(వీరులపాడు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పిలుపునిచ్చారు. స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా మండలంలోని జమ్మవరం గ్రామంలో తడి, పొడి చెత్త సేకరణ డబ్బాలను బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ వ్యర్థ రహిత సమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశముందని ఎవరికి వారు ఇంటి పరిసరాలను, వీధులను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని సూచించారు. ప్రజలు పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. ప్రభుత్వం అందజేసిన డబ్బాలలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఉంచి ఇళ్ల వద్దకు వచ్చిన సిబ్బందికి అందించాలని సూచించారు. ఎంపీపీ కోటేరు లక్ష్మీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, పార్టీ గ్రామ కన్వీనర్ నన్నెబోయిన తిరుమలరావు, ఎంపీటీసీ సభ్యురాలు యాదాల సుజాత, వైస్ ఎంపీపీ వేమూరి ఆదాం, నాయకులు యాదాల దాసు, మేచర్ల రమేష్, నాగేశ్వరరావు, సురేష్, కుంపటి శ్రీను, వేల్పుల శ్రీనివాసరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలు

ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ ఉదయభాను తదితరులు

జగ్గయ్యపేట అర్బన్: నేటి ఆధునిక సమాజంలో వృత్తి విద్యకు ఎంతో భవిష్యత్ ఉందని, రానున్న రోజుల్లో ఒకేషనల్ కోర్సులకు అత్యంత ప్రాధాన్యం ఉంటుందని, వృత్తి విద్య వలన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. స్థానిక ముక్త్యాల రోడ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి కళాశాలల వలన పారిశ్రామిక వాడగా ఉన్న జగ్గయ్యపేట ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని చెప్పారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలను విస్తృతంగా కల్పించే లైఫ్ స్కిల్స్ ఇంటర్మీడియట్ వృత్తి విద్య కళాశాలను మన జగ్గయ్యపేటలో ప్రప్రథమంగా ఏర్పాటుచేయడం అభినందనీయమని చెప్పారు. ఈ కళాశాలలో అందించే నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్, డైరీయింగ్ తదితర కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, కౌన్సిలర్లు గింజుపల్లి వెంకట్రావు, కళాశాల ప్రతినిధులు రంగాపురం నరసింహారావు, పెనుగొండ వెంకట రాజీవ్, తంగెళ్ల వెంకటేశ్వరరాజు, జల్లా తిరుపతిరావు, వంగరి లక్ష్మీనారాయణరావు, నాయకులు ఫిరోజ్‌ఖాన్, తన్నీరు నాగేంద్ర, పూసల పుల్లారావు, శేషం ప్రసాద్, చిరంజీవి, కాసర్ల బాలస్వామి పాల్గొన్నారు.

దిశ యాప్‌పై స్పెషల్ డ్రైవ్

నందిగామ: ప్రతి ఒక్కరి మొబైల్ ఫోన్ లో దిశా యాప్ తప్పనిసరిగా ఉండాలని ఏసీపీ జనార్ధన నాయుడు సూచించారు. పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సెంటర్ లో బుధవారం రాత్రి దిశ యాప్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ప్రతి ఒక్కరికీ కౌన్సెలింగ్ ఇచ్చి మొబైల్ ఫోన్‌లలో దిశా యాప్ డౌన్ లోడ్ చేయించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలో ప్రభుత్వం మహిళల రక్షణ కోసం దిశ యాప్ ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటికే దిశా యాప్ ద్వారా ఎంతోమంది రక్షించబడ్డారన్నారు. ఎస్ హెచ్ ఓ హనిష్, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ నిర్మాణంలో పొరపాట్లకు తావివ్వకండి



భవానీపురం(విజయవాడపశ్చిమ): అద్భుతంగా నిర్మాణం జరుగుతున్న అంబేడ్కర్ విగ్రహ నిర్మాణంలో ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా పనులు జరగాలని మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. స్వరాజ్యమైదానంలో జరుగుతున్న అంబేడ్కర్ విగ్రహ నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఎలివేషన్‌లో శాండ్ స్టోన్‌తో తయారు చేసిన అల్యూమినియం ఛానల్స్‌ను పరిశీలించారు. సీలింగ్, ప్లాస్టింగ్ పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులు నిర్వహించాలని క్వాలిటీ కంట్రోల్ అధికారులను ఆదేశించారు. కారిడార్ మొత్తంలో జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే విగ్రహ నిర్మాణంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో తెలుసుకుని పలు సూచనలు చేశారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కారిడార్ మొత్తం గ్రానైట్ ఫుట్‌పాత్, ల్యాండ్ స్కేప్, కాంపౌండ్‌వాల్ నిర్మాణాలను పరిశీలించిన కమిషనర్ అన్ని భాగాలను కలిపి జాగ్రత్తగా విగ్రహ నిర్మాణం చేయాలని సూచించారు.

లింకేజీ రుణాలు చెల్లించాలి

కంచికచర్ల: డ్వాక్రా సంఘ సభ్యులు బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకుని ఆర్థికంగా ఎదగాలని వైఎస్సార్ క్రాంతి పథం డీపీఎం శోభారాణి అన్నారు. అరుంధతీనగర్‌లో బుధవారం డ్వాక్రా సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు డీపీఎం మాట్లాడుతూ మండలంలో 1,830 డ్వాక్రా సంఘాలున్నాయని, 2022 -23 సంవత్సరంలో 966 గ్రూపులకు రూ.68.50 కోట్ల రుణాలు ఇచ్చామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలకు ఉన్నతి రుణాలు, బీసీ, మైనార్టీలకు బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాలు ఇస్తున్నామని చెప్పారు. యూనిట్ ప్రాదిపదికన ప్రతి మహిళకు రుణాలు ఇస్తామని పేర్కొన్నారు. జగనన్న తోడు రుణాలు, గొర్రె పిల్లల పెంపకం గురించి మహిళలకు అవగాహన కల్పించారు. ఏపీఎం కోట భాస్కరరావు, సీసీలు నరసింహారావు, రమణ వీఓలు, డ్వాక్రా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం

ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

ముచ్చింతాల(పెనుగంచిప్రోలు): ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. సచివాలయం వద్ద హైదరాబాద్‌కు చెందిన గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారిచే స్థానిక గ్రేస్ న్యూలైఫ్ చర్చి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్, క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ క్యాన్సర్‌కు సంబంధించి ముందస్తు పరీక్షలు చేయించుకోవటం వలన ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే వ్యాధి బారి నుంచి తప్పించుకోవచ్చన్నారు. రాష్ట్రంలో వైద్య రంగానికి గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం కల్పిస్తుందని చెప్పారు. ప్రతి పేదవాడికి ఆరోగ్యపరంగా హాయిని కల్పించే విధంగా వైద్య సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. చర్చి తరుపున రెవరెండ్ జె బర్నబాస్ శిబిరాన్ని ఏర్పాటు చేయించటం అభినందనీయమని తెలిపారు. ఇటువంటి శిబిరాలకు తమ తరుపున సహకరిస్తామన్నారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉదయభాను మాట్లాడుతూ గ్రామంలో సీసీరోడ్లు, డ్రైనేజి నిర్మాణానికి అవసరమైన రూ.35 లక్షలు నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. గ్రామంలో విలువైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇవ్వటం జరిగిందని, వెంటనే లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కులూరి రాంబాబు, పెనుగంచిప్రోలు సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు బేరోతుల నాగమణి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు వూట్ల నాగేశ్వరరావు, గ్రామాధ్యక్షుడు నూకవరపు శ్రీనివాసరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్, నాయకులు జి వడ్డీకాసులు, బెల్లంకొండ స్వామి, కరిసె కరుణాకర్, చవల రామారావు, గోనెల శివ, తదితరులు పాల్గొన్నారు.

పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధికే మార్ట్‌లు

ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



మాట్లాడుతున్న విప్ ఉదయభాను, పక్కన సర్పంచ్ పద్మకుమారి, తదితరులు

పెనుగంచిప్రోలు: పొదుపు సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధికి మహిళా మార్ట్‌లు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. మండల సమైఖ్య కార్యాలయంలో జరుగుతున్న విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ మహిళల స్వయం సమృద్ధి సాధన కోసం డ్వాక్రా మహిళలే యజమానులుగా నిర్వహిస్తున్న జగనన్న మహిళా మార్ట్‌లు ద్వారా మహిళలు విజయాలు సాధిస్తున్నారని చెప్పారు. ఆర్థికంగా ఎంతో ఎదుగుతున్నారన్నారు. మహిళలకు వ్యాపార అభివృద్ధి నిమిత్తం నియోజకవర్గంలో మహిళా మార్ట్‌లు ఏర్పాటు చేస్తున్నామని దానిలో భాగంగా పెనుగంచిప్రోలులో కూడా మహిళా మార్ట్ ఏర్పాటు త్వరలో జరగాలన్నారు. చంద్రబాబు డ్వాక్రా మహిళలను మోసం చేస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా మహిళలకు విడతల వారీగా రుణమాఫీ చేయటంతో పాటు ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, మండల సమైఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వేల్పుల రవికుమార్, ఏపీఎం రాజారావు, ట్రైనర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన



రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపనలో మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర తదితరులు

జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని 9 వ వార్డు కృష్ణానగర్, 25 వ వార్డు కబేళా రోడ్డులో సుమారు రూ.40 లక్షలతో నిర్మించనున్న రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు గురువారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 9 వ వార్డులో గాయత్రీ ఆశ్రమం, ఆర్టీవో కార్యాలయం రోడ్డులో నిత్యం వాహనాల రద్దీ ఉండటం వలన రోడ్డంతా గుంతలుగా మారిందని చెప్పారు. దీంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. స్థానికులు ఎమ్మెల్యే సామినేని ఉదయభాను దృష్టికి సమస్య తీసుకురావడంతో రోడ్డు మంజూరు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు కర్ల శాంతకుమారి, పేరం సైదేశ్వరరావు, నాయకులు కాశి కిషోర్, పూసాల పుల్లారావు, దువ్వల రామకృష్ణ, జార్జి, మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు, ఏఈ హనుమంతరావు పాల్గొన్నారు.

రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి

సీఎంఎస్ డాక్టర్ శౌరిబాల



శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న సీఎంఎస్ డాక్టర్ శౌరిబాల

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ సహకారంతో విజయవాడ రైల్వే ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రైల్వే ఆస్పత్రి సీఎంఎస్ డాక్టర్ శౌరిబాల పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రక్తదానంపై ప్రజల్లో ఎన్నో అపోహలు ఉన్నాయని, వాటిని విస్మరించి ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం వలన ఆ వ్యక్తిలో కొత్త రక్తకణాలు ఉత్పత్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. రక్తదాతల సాయంతో ఆపదలో ఉన్న వారి జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు.

పౌష్టికాహారం అందించేందుకే సంపూర్ణ పోషణ పథకం

మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర



సంపూర్ణ పోషణ ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్



జగ్గయ్యపేట ర్యాలీలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు



ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్ జ్యోతిబ్రహ్మం, తదితరులు



పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది



పౌష్టికాహార కిట్లను అందజేస్తున్న కౌన్సిలర్లు

జగ్గయ్యపేట అర్బన్: చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడం కోసమే జగనన్న సంపూర్ణ పోషణ పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. జనభాగీధర కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో గర్భిణులకు, బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యం కోసం జగనన్న ఏర్పాటుచేసిన జగనన్న సంపూర్ణ పోషణ కిట్లను మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్‌తో కలిసి చైర్మన్ రాఘవేంద్ర పంపిణీ చేశారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రక్త హీనత, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న గర్భిణులు, బాలింతలు, 6 నుంచి 72 నెలల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, వైఎస్సార్ సీపీ నాయకులు కాశి కిషోర్, పూసాల పుల్లారావు, దువ్వల రామకృష్ణ, జార్జి తదితరులు పాల్గొన్నారు. జన భాగీధర కార్యక్రమంలో భాగంగా స్థానిక 1,2,3,5 వ వార్డుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంగన్ వాడీ టీచర్లు ఆర్.మేరి, పి.శ్రీదేవి,డి.దీవెనమ్మ, కె.భారతి, ఎస్.పద్మజ, హెల్పర్లు పాల్గొన్నారు.

ఆటపాటలతో విద్య

అనిగండ్లపాడు(పెనుగంచిప్రోలు): అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తారని సర్పంచ్ బి.జ్యోతిబ్రహ్మం అన్నారు. జనబాగీ దారీ కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లులకు అవగాహన కల్పించటంతో పాటు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు ప్రీస్కూల్ విద్యపై అవగాహన కల్పించటంతో పాటు పీపీ1, పీపీ2 సిలబస్ పుస్తకాలు, చైల్డ్ అసెస్మెంట్ నివేదిక, పిల్లలు తయారు చేసిన ప్రీస్కూల్ మెటీరియల్‌ను కూడా అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రదర్శించారు. కొణకంచిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గోనెల దేవి., ఆయుర్వేద ఆసుపత్రి వైద్యాధికారి కె వాణి , అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార కిట్లు పంపిణీ

నందిగామ: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పట్టణంలోని 3, 4 వ వార్డ్ కౌన్సిలర్లు షేక్ ఖాలిక్, మారం అమరయ్య రు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన భగీరథ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని 3,4 వ వార్డు ల పరిధిలో గల పలు అంగన్వాడీ కేంద్రాలలో బాలింతలకు, గర్భిణులకు వైఎస్సార్ పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పూర్తి ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా మునుపెన్నడూ లేని విధంగా జగన్ సర్కార్ చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. కృష్ణకుమారి, కరుణ కుమారి, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీలకు పంపాలి

బండిపాలెం(జగ్గయ్యపేట): చిన్నారులను అంగనవాడీ కేంద్రాలకు తల్లిదండ్రులు పంపాలని చిల్లకల్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి లక్ష్మీభార్గవి పేర్కొన్నారు. గ్రామంలో మహిళా శిశు చైతన్యం, గ్రామ స్థాయి ప్రచార కార్యక్రమాల్లో భాగంగా బుధవారం జనభగీదారి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రచార యాత్ర చేసి చిన్నారులను తల్లిదండ్రులు అంగనవాడీ కేంద్రాల్లో చేర్పించటం వల్ల అనేక ప్రయోజనాలుంటాయని తెలిపారు. ముఖ్యంగా పౌష్టికాహారంతో పాటు చదువుపై మక్కువ పెంచేలా ఆటపాటలతో చదువు చెప్పటం జరుగుతుందన్నారు. సూపర్‌వైజర్‌లు, అంగనవాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ

వత్సవాయి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ వహించి పలు మార్పులను తీసుకొచ్చారని ఐసీడీఎస్ అసిస్టెంట్ సీడీపీవో నాగమణి తెలిపారు. మండలంలోని మక్కపేట, వత్సవాయి గ్రామాల్లో బుధవారం జన భాగీదారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల జీవితంలో 6 సంవత్సరాలు అత్యంత విలువైనదని చెప్పారు. మూడేళ్ల వరకు తల్లి ఒడికి ఇంటికి పరిమితమైన పిల్లలు తర్వాత బయట ప్రపంచాన్ని అర్థం చేసుకునే ప్రయత్నాన్ని మొదలుపెడతారని చెప్పారు. అంగన్‌వాడీలో ఆటపాటల ద్వారా వారి మనస్సుకు హత్తుకునేలా విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ విద్యా ప్రభావం పిల్లల్లో ప్రాథమిక ఉన్నత స్థాయిలలో కూడా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించిచాలని తెలిపారు. సర్పంచ్ గుడేటి శారమ్మ, సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మీ, బీబీజాన్, శారద తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఇంజినీరింగ్ విద్యార్థిని అదృశ్యంపై భవానీపురం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఊర్మిళానగర్ చెందిన గంగిరెడ్డి లక్ష్మీప్రసన్న నగర శివారల్లోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. ప్రతి రోజు ఉదయం ఇంటి నుంచి కళాశాలకు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి వస్తోంది. రోజులాగానే లక్ష్మీప్రసన్న తండ్రి ఈ నెల 12న తేదీ ఉదయం జోజి నగర్ చర్చి సెంటర్ దగ్గర బస్సు ఎక్కించారు. కళాశాలకు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాలేదు. ఆమె తల్లిదండ్రులు చుట్టుపక్కల, బంధువులు తెలిసిన వారిని అడిగినా ఆచూకీ లభించలేదు. దీనిపై విద్యార్థిని తండ్రి గంగిరెడ్డి భవానీపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.